

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

04 ఫిబ్రవరి 2026 పేజీలు : 08


- అవసాన దశలో.. కొత్తూరు తెలుగుగంగ ప్రాజెక్టు కాలనీ
- వెంటాడుతున్న పర్యవేక్షణ వైఫల్యాలు
- ఆమడదూరంలో నిర్వహణ చర్యలు
- మసిబారిన ముఖద్వారం నేమ్‌బోర్డ్..
- తుప్పు పట్టిన మెయిన్ గేట్లు శిథిలావస్థలో క్వార్టర్స్ సముదాయాలు
- పోటెత్తుతున్న డ్రైనేజీ నీరు తిష్ట వేసిన పారిశుధ్యం
- చాప కింద నీరులా పెరుగుతున్న ఆక్రమణలు..
- అన్యాక్రాంతమవుతున్న స్థలాలు
- 43 ఏళ్లనాటి ఘన చరిత్రకు చెదలు
- మేల్కొనకపోతే ఆనవాళ్లు కూడా ప్రశ్నార్థకమే ?




## తెలుగు గంగ స్థలాలకు
# నిర్లక్ష్యపు గ్రహణం

నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :

జలవనరుల శాఖలో అంతర్భాగమైన తెలుగు గంగ సర్కిల్ పరిధిలోని విలువైన స్థలాలకు నిర్లక్ష్యపు గ్రహణం పట్టడంతో రక్షణ కరువైనట్లు తెలుస్తుంది. ఎంతో ప్రాధాన్యత కలిగిన తెలుగు గంగ సర్కిల్ ఆధీనంలో కొత్తూరు తెలుగు గంగ ప్రాజెక్టు కాలనీకి సంబంధించి 16.17 ఎకరాల స్థల విస్తీర్ణంలో 43 ఏళ్లనాటి ఘన చరిత్రకు నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు. అయితే కొత్తూరు తెలుగుగంగ ప్రాజెక్ట్ క్యాంప్ కాలనీని వెంటాడుతున్న పర్యవేక్షణ వైఫల్యం.. కానరాని నిర్వహణ చర్యల వల్ల దాదాపు అవసాన దశకు చెరువలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. జల వనరుల శాఖలో అంతర్భాగమైన తెలుగు గంగ సర్కిల్ ఆధీనంలో ఉన్న కండలేరు రిజర్వాయర్ ఆనకట్టనిర్మాణం సమయంలో పాలనాపరమైన సౌలభ్యంతో అన్ని రకాల కార్యక్రమాల కార్యాచరణను ఇక్కడి నుంచే అమలు చేయాలన్న ఉద్దేశంతో 1983లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎంతో ముందు చూపుతో చొరవ తీసుకొని నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు ప్రాంతంలో తెలుగు గంగ ప్రాజెక్ట్ క్యాంపు కాలనీ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కండలేరు జలాశయ నిర్మాణానికి సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాల తాలూకు సేవలను ఇక్కడి నుంచి అమలు చేయడంతోపాటు ఇంజనీర్లు.. వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది నివాసాలు ఉండేందుకు అన్ని రకాల మౌలిక వసతులతో కూడిన భవన సముదాయాల నిర్మాణాలతో ప్రత్యేకంగా క్వార్టర్స్ ఏర్పాటు చేశారు. ఇదేక్రమంలో పాలనాపరమైన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం తెలుగు గంగ సర్కిల్ కార్యాలయ పర్యవేక్షణలో ఎస్ఎస్ఎల్‌సి అండ్ ఎస్‌బి డివిజన్ 3, సబ్ డివిజన్స్-1,2,3లతోపాటు

-మిగతా 2లో



---

కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా

## వేమిరెడ్డి దంపతులు



2లో

మేయర్ రూప్ కుమార్ యాదవ్

నగర పాలక సంస్థ సచివాలయ కార్యదర్శి రఘుకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

---

రహదారి భద్రతా నియమాలు

## నియమాలు పాటించాలి



- స్పీడ్‌బ్రేకర్లతో పొంచి ఉన్న ప్రమాదాలను గుర్తించాలి
- మితిమీరిన వేగం ప్రాణాపాయం
- ఆర్‌అండ్‌బి పర్యవేక్షక ఇంజనీరు ప్రసాద్

02

---

## 'చలో పోతిరెడ్డిపాడు'

పోస్టర్ ఆవిష్కరించిన కాకాణి



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి కుమ్మక్కై రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపి రాయలసీమ రైతులకు, ప్రజలకు సాగు, తాగునీరు రాకుండా రాయలసీమకు చేస్తున్న అన్యాయానికి వ్యతిరేకంగా చేపట్టిన 'చలో పోతిరెడ్డిపాడు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి.. వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు.

---

# మంత్రి లోకేష్‌కు ఎంపీ వేమిరెడ్డి ఆత్మీయ స్వాగతం



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టుల విషయమై కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. మంగళవారం సాయంత్రం రాత్రి ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న నారా లోకేష్‌కి ఎంపీ వేమిరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీని నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు.



# కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా వేమిరెడ్డి దంపతులు

**మేయర్ రూప్ కుమార్ యాదవ్ - సచివాలయ కార్యదర్శి రఘుకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రజాసేవ అంటే కేవలం అభివృద్ధి పనులు చేయడమే కాదు.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తమకు తామే సాటి అని వేమిరెడ్డి దంపతులు నిరూపించారన్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నెల్లూరు నగరపాలక సంస్థ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి రఘు సతీమణి పావనికి వైద్య ఖర్చులు భారమై ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందుల గురించి ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ ద్వారా తెలుసుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న పావనిని ఆదుకోవాల్సిందిగా తన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి చెప్పడంతో.. మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నగరపాలక సంస్థ సచివాలయ కార్యదర్శి రఘుకు 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం అందించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎంపీ ప్రభాకర్ రెడ్డి ఢిల్లీలో ఉండడంతో ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. ఇంచార్జ్ మేయర్, కమీషనర్ల సమక్షంలో రఘుకు 3 లక్షలు అందించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. ఎంపి వేమిరెడ్డి దంపతుల దాతృత్వాన్ని కొనియాడారు. వైద్య ఖర్చులు భారమై ప్రాణాపాయ స్థితిలో ఉన్న పావనిని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నగరపాలక సంస్థ కమీషనర్ నందన్ మాట్లాడుతూ.. సచివాలయ ఉద్యోగి కుటుంబం పడుతున్న కష్టాన్ని తమ సొంత కష్టంగా భావించి ఆదుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. మానవత్వమే చిరునామాగా స్పందించి ప్రాణాపాయ స్థాయిలో ఉన్న సచివాలయ ఉద్యోగి సతీమణి వైద్య ఖర్చులకు 3 లక్షలు ఆర్థిక సహాయం అందించిన వేమిరెడ్డి దంపతుల దాతృత్వాన్ని అభినందించారు. కష్టకాలంలో కొండంత అండగా నిలిచిన వేమిరెడ్డి దంపతులకు రఘు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, బాధితుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలు పాటించాలి

**స్పీడ్‌బ్రేకర్లతో పొంచి ఉన్న ప్రమాదాలను గుర్తించాలి - మితిమీరిన వేగం ప్రాణాపాయం - ఆర్అండ్‌బి పర్యవేక్షక ఇంజనీరు ప్రసాద్**

**నెల్లూరు /వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని వివిధ ప్రదేశాలను కలుపుతూ అనుసంధానం చేయబడిన రోడ్డు మార్గాల గుండా రాకపోకలు సాగించే పాదచారులు, వాహనదారులు.. రహదారి భద్రత నియమాలు పాటించడం శ్రేయస్కరమని ఆర్అండ్‌బి పర్యవేక్షక ఇంజనీరు ప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక కొండాయపాలెం గేట్ సమీపంలో ఉన్న రహదారులు.. భవనాల శాఖ వలయం నుంచి మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలోని వివరాలలో ఉన్నాయి. అవగాహన లోపం.. తొందరపాటు తనంతో రహదారి భద్రతా నియమాలను విస్మరించి అకస్మిక రోడ్డు ప్రమాదాల బారిన పడుతూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్న దురదృష్టకర సంఘటనలతో కూడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. క్షణిక తొందరపాటుతో తీసుకునే నిర్ణయాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని పలు గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల పరిధిలో ఆర్అండ్‌బి అధికారులను సంప్రదించకుండానే నిర్దేశిత కొలమానాలు పాటించకుండా స్థానికులు అనధికారికంగా ఏర్పాటు చేసుకుంటున్న స్పీడ్ బ్రేకర్ల వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు. ముఖ్యంగా మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న వాహనదారులు స్పీడ్‌బ్రేకర్ల వద్ద రెప్పపాటు ఏమరపాటుతో వ్యవహరించినా.. ఊహించని ప్రమాదాల రూపంలో ప్రాణాలు కోల్పోవడం.. శాశ్వత వైకల్యానికి గురికావడం వంటి దురదృష్టకర సంఘటనలతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. **'నిదానమే ప్రధానం..' 'మితిమీరిన వేగం.. ప్రాణాపాయం'** అనే నినాదం వాహనదారులు.. పాదచారులకు ఆచరణీయం కావాలని, రహదారి నియమాలు పాటిస్తూ ప్రమాద రహిత వాతావరణంలో అందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.




# తెలుగుగంగ స్థలాలకు.. నిర్లక్ష్యపు గ్రహణం

*(మొదటి పేజీ తరువాయి)*

జల వనరుల శాఖలో అందరు భాగమైన జిల్లా వరప్రసాదని సోమశిల సర్కిల్ పరిధిలోని డివిజన్-6తో పాటు క్వాలిటీ కంట్రోల్ సెల్ డివిజన్ విభాగాలకు సంబంధించిన కార్యాలయాల సముదాయాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇక్కడి నుంచే ఆయా విభాగాల వారీగా అన్ని రకాల పరిపాలన ఎంతో సజావుగాను.. సమర్థవంతంగానూ సాగింది. ఇదే ఆవరణలో గత రెండేళ్ల క్రితం రేడియో కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. జలవనరుల శాఖకు సంబంధించిన ఎన్నో రకాల సేవలను సజావుగా అందిస్తున్న సమయంలో అధికారులలో నెలకొన్న బాధ్యతారాహిత్య భావం వల్ల క్రమక్రమేనా పర్యవేక్షణ వైఫల్యం చోటు చేసుకోవడంతో పాటు నిర్వహణపరమైన చర్యలు కొరవడటంతో మెయిన్ గేట్ ముఖద్వారం వద్ద రంగు వెలసి మసిబారిన నేమ్‌బోర్డు.. తుప్పు పట్టి ఏ క్షణమైనా విరిగిపోయేందుకు సిద్ధంగా ఉన్న గేట్లు.. శిథిలావస్థకు చేరుకున్న క్వార్టర్స్ సముదాయాలు.. ఇవీ చాలవన్నట్లు ప్రాజెక్టు కాలనీకి చుట్టుప్రక్కల ఉన్న డ్రైనేజీ నీరంతా లోపలికి వదిలి వేస్తుండడంతో తిష్ట వేసిన పారిశుద్ధ్యం అంటు రోగాలకు నిలయంగా మారింది. ఇదిలా ఉండగా ప్రాజెక్టు కాలనీ స్థలాలపై కన్నేసిన కొందరు ఆక్రమణదారులు చాప కింద నీరులా మారి ఇప్పటికే అవకాశం ఉన్నంతవరకు స్థలాలను ఆక్రమించడంతోపాటు ఏకంగా నిర్మాణాలు జరపటం గమనార్హం. దీనికి తోడురోడ్డు విస్తరణ పనుల పేరుతో నెల్లూరు నగర మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మెయిన్‌రోడ్డు మార్జిన్ పక్కన ఉన్న తెలుగుగంగ క్యాంప్ కాలనీ ప్రహరీ గోడను తొలగించడంతో.. ఇదే అదునుగా భావించిన కొందరు ఆక్రమణ దారులు ఏకంగా దుకాణాలు పెట్టుకునేందుకు అవసరమైన గదులు.. పక్కా గృహాలు నిర్మించడంతోపాటు మిగిలిన స్థలాలు కూడా ఇప్పటికే దాదాపు 40 శాతం వరకు అన్యాక్రాంతం చేసి తమ ఆధీనంలో ఉంచుకున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్న సంబంధిత ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా ఉదాసీన ధోరణిని అనుసరిస్తుండడం వెనుక ఆంతర్య మేమిటోనన్న సందేహాత్మక విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి నిద్రవస్థలో ఉన్న ఉన్నతాధికారులను అప్రమత్తం చేసి కొత్తూరు తెలుగుగంగ క్యాంపు కాలనీ పర్యవేక్షణపై అప్రమత్తం చేయకపోతే, 43 ఏళ్లనాటి చరిత్ర కలిగిన ప్రస్థానం కనుమరుగయ్యే పరిస్థితులు ఎదురవుతాయనే అభిప్రాయాలు విశ్లేషకులు నుంచి వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కొత్తూరు తెలుగుక్యాంపు కాలనీ అన్యాక్రాంతానికి గురికాకుండా కాపాడుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలని స్థానికులు చర్చించుకుంటున్నారు.

### జేమ్స్ గార్డెన్ ప్రాంతంలో

# రైల్వే సమస్యలపై ఎంపీ దృష్టి

- ఇక్కడి సమస్యలను పరిష్కరించాలంటూ డివిజనల్ రైల్వే మేనేజర్‌కు లేఖ
- అసాంఘిక కార్యక్రమాలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడి
- స్పందించిన డీఆర్ఎం, చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని జేమ్స్ గార్డెన్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు విజయ్ మహాల్ గేట్ వరకు ఉన్న రహదారి, రైల్వే ట్రాక్ వెంట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి డివిజనల్ రైల్వే మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జేమ్స్ గార్డెన్ హౌస్ ఓనర్స్ అండ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అధ్యక్షులు ఇండ్ల వెంకట రాఘవేంద్ర, నాగేశ్వరరావు, నాగేంద్ర తదితరులు ఇటీవల ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తెచ్చారు. దాంతో స్పందించిన ఎంపీ సమస్యలను డీఆర్ఎంకు పంపారు. ఈ రైల్వే ట్రాక్ వెంట గోడ లేకపోవడంతో దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. రైల్వే సరిహద్దు వెంట 40 అడుగుల వెడల్పు గల రోడ్డు అందుబాటులో ఉందని, దానిని ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. వెంకటరాంపురం ప్రాంతంలో మూసివేసిన ఇరిగేషన్ కాలువను పార్క్, వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లేఖకు స్పందించిన డీఆర్ఎం.. అభ్యంతరాలను పరిశీలిస్తామని, నెల్లూరు నగరంలోని జేమ్స్ గార్డెన్, వెంకట్రామపురం ప్రాంతంలో రైల్వే ట్రాక్‌వెం కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దీనిపై అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలపై స్పందించి తక్షణమే రైల్వే శాఖకు తెలిపి చర్యలు తీసుకునేలా కృషి చేసిన ఎంపీ వేమిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాతో ఎంపీ వీపీఆర్ భేటీ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఢిల్లీలోని స్పీకర్ కార్యాలయంలో స్పీకర్ ఓంబిర్లాని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనతో భేటి అయిన ఎంపీ.. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. సభలో పరిస్థితులపై మాట్లాడారు. భేటీలో ఇతర టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో కరెంటోళ్ల జనబాట



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో మంగళవారం కరెంటోల్ల జనబాట కార్యక్రమం నిర్వహించగా పవిద్యుత్ శాఖ ఏఈ జమీల బేగం, వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాల సమీపంలో ఉండే చెత్తను చెట్లను తొలగించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రజలకు విద్యుత్ వినియోగంపై పలు సూచనలు చేశారు. వీరితో పాటు విద్యుత్ సిబ్బంది కృష్ణారెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటంరెడ్డిని కలిసిన జనసేన కిషోర్ గునుకుల

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 'సమస్య అంటే సమాధానం'గా నిరంతరం ప్రజల్లో తిరుగుతున్న తదుపరి కాబోయే ఎమ్మెల్యే కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో భేటీ అయ్యారు ఆరోగ్యరీత్యా నెల విరామం తీసుకున్న అనంతరం మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టిన ప్రజా నాయకుడు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల జనసేన నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి మెరుగుపడినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజాసేవలో ఆయన మరింత శక్తివంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలపై పోరాటమే లక్ష్యంగా పనిచేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం నెల్లూరు రాజకీయాల్లో మరింత బలంగా నిలుస్తుందని కిషోర్ గునుకుల పేర్కొన్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే శక్తులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంటుందని, ప్రజాసమస్యల పరిష్కారమే కేంద్రబిందువుగా రాజకీయాలు సాగాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు జిల్లా ప్రధాన



కార్యదర్శి గునుకుల కిషోర్‌తోపాటు జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, పట్టణ కార్యదర్శి శరవణ, 16వ డివిజన్ నాయకులు నరహరి, తరుణ్ ప్రతాప్, నగర నాయకులు షాజహాన్, వర్షన్, హర్ష, బ్లూ బర్డ్ సెక్యూరిటీ అధినేత వేముల శివకృష్ణ, కార్ 24 ట్రావెల్స్ అశోక్, డ్రీమ్ బస్ అధినేత బాలాజీ తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన కాకర్ల



- ఆధైర్యపడకండి.. అండగా ఉంటామని హామీ
- మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే కాకర్ల భరోసా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మృతుల కుటుంబం సభ్యులు అధైర్యపడకండి తాను ఎల్లవేళలా అండగా ఉంటా.. ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేయడంటూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మృతుల కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. మంగళవారం దసరపల్లి లో గతనెల 14వ తేదీన మండలంలోని దాసరిపల్లి గ్రామానికి చెందిన తల్లీకుమారుడు సయ్యద్ సాషెర, మజహర్లు అదే గ్రామానికి సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాతడడంతో టీడీపీ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎస్ఐలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనులను అడిగి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన వారు ఎంతటివారైనా వదలొద్దని, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రమాదా బీమాతోపాటు సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబానికి అన్నివిధాల ఆదుకునేలా చర్యలు చేపడతానన్నారు. అలాగే కాకర్ల చారిటబుట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక తోడ్పాడునందిస్తానని వారికి భరోసా ఇచ్చారు. జాతీయ రహదారుల నిర్మాణంతో ఇటీవల రోడ్డు ప్రమాదాల అధికంగా చోటుచేసుకుంటున్నాయన్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించడంతోపాటు పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, మాజీ సర్పంచ్ సయ్యద్ జమృతాజాపర్ మొహిద్దీన్, టీడీపీ నాయకులు బొజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా, గడ్డం శ్రీనివాసులు, బొజ్జా శ్రీనివాసులు, నరసింహా, కిరణ్, కాలేషా, నవాజ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దళిత నాయకుడు టిఎం రమేష్ మాదిగ హత్యకు నిరసన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు నియెజవర్గ వర్గ కమిటి ఆధ్వర్యంలో ఏపి ఏమ్మార్ పిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ హత్యపైన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిలుగా ఏపి ఎమ్మార్పీఎస్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసిపోగు బాబు మాదిగ, మాదిగ ఉద్యోగల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిచ్చు అవినాష్ (ప్రముఖ దంత వైద్యులు సివిల్ సర్జన్) పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదిన కర్నూల్ జిల్లా తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన టీఎం రమేష్ పైన జరిగిన హత్య అత్యంత హేయమైన చర్యగా భావిస్తూ తమ డిమాండ్ లను ఆమోదించాలని డిమాండ్స్ పై ప్రభుత్వం స్పందించాలని కోరారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో ఏపి ఏమ్మార్పీఎస్ ఆత్మకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ భూలోకం రత్నం మాదిగ జిల్లా కార్యదర్శి పట్టపు హరి ఏసిపోగు శ్రీనివాసులు మంద శ్రీనివాసులు, అంకి హరికృష్ణ, చాట్ల వెంకటేశ్వర్లు, గంగిపాక పోలయ్య చెప్పు డప్పు కళాకారుల సంఘం జిల్లా




ఉపాధ్యక్షులు, దండు రత్నం పెంచలస్వామి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాల విచారణకు తక్షణమే ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని, రమేష్ హత్య వెనుక ఉన్న కుట్రదారులపై సెక్షన్ 120దీ, 34, 149 కింద కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంవెంటనే కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



# కుష్ఠువ్యాధిగ్రస్తుల పట్ల ఆదరణ చూపాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** సమాజంలో కుష్ఠువ్యాధి సోకిన వారి పట్ల ఆదరణ చూపాలని ఎంఈవో-2 టీశ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫడ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏపీ వలంటరీ హెల్త్ సహకారంతో జరిగిన ప్రపంచ కుష్టువ్యాధి దినోత్సవ అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కుష్ఠువ్యాధిని నార్వే శాస్త్రవేత్త హేన్రిక్ కనిపెట్టాడన్నారు. ఇది మైక్రో బ్యాక్ రియల్ లైఫై బ్యాక్టీరియా నుంచి వస్తుందన్నారు. ప్రస్తుతం వ్యాధి మందులతో నయమవుతుందన్నారు. ఈ వ్యాధి పట్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫడ్స్ డైరెరక్టర్ పీవీ రమణయ్య, హెచ్ఎం జీ.శ్రీనివాసులు, పడ్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని 17 పంచాయతీల కార్యదర్శులు ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టికేంద్రీకరించాలని ఎంపీడీవో బీ.శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో ఇంటి పన్ను బకాయిలు రూ.71,79,264లు ఉండగా ఇప్పటివరకు రూ.19,75,215 లు వసూలు చేయడం జరిగిందన్నారు. ఇంటి పన్నులు ఈనెల 15వ తేదీలోపు పూర్తిగా వసూలు చేయాలన్నారు. బకాయిదారులు సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. నూరు శాతం పన్నులు వసూలు చేసిన పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. కావున కార్యదర్శులు నూరు శాతం పన్నుల వసూలుకు సహకరించాలని ఆయన కోరారు.

## గ్రామ సచివాలయం తనిఖీ : ఎంపీడీఓ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేమలచెడు, అనంతమడుగు స్వర్ణ గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ ఎంవి మోహన్‌రెడ్డి అకస్మాత్ తనిఖీలు చేశారు. సచివాలయం సిబ్బంది టైం టు టైం డ్యూటీ కి వస్తున్నారా లేదా అని తనిఖీ చేయడం జరిగింది. అంతేకాకుండా యూనిఫైడ్ ఫ్యామిలీ బెనిఫిట్ సర్వే, సిటిజెన్, ఈ కేవైసీ సర్వే, ఇతర సర్వేల గురించి ఎంతవరకు పని చేశారన్న విషయాలపై చర్చించి మిగతా బ్యాలెన్స్ ఉన్నటువంటి వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన సచివాలయంలోని రికార్డులు అన్నీ కూడా పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి తెలిపారు.

## పేదలకు సాయపడిన చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయతీలోని దేవర దిబ్బ గిరిజన కాలనీలో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ నెల్లూరు వారు పేదలైన 35 గిరిజన కుటుంబాలకు నిత్యవసర సామాన్లు, పూరి గుడిసె పైన వేసే పట్టలు (టార్పిన్ పట్టా) దోమతెరలు అందించడం జరిగిందని సర్పంచ్ కావలి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ విధంగా పేదలకు సాయపడడంలో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ వారు తన అభ్యున్నతిని చాటుకున్నారని పైనపురం పంచాయతీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పైనాపురం గ్రామస్తులు టీడీపీ నాయకులు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుగ్రహీతకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎంఈవో కార్యాలయంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్గా పని చేస్తున్న షేక్ అబ్దుల్‌అలీమ్ గతనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందు కోవడంతో మంగళవారం ఎంఈవోలు, సిబ్బంది సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి వృత్తి పట్ల క్రమశిక్షణ, అంకితభావం కలిగి ఉంటే నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మస్తాన్వలి, సీఆర్‌ఎంటీలు, ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

# వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ నేత్ర వాహన వైద్య శిబిరాన్ని గుండె మడగల గ్రామంలో నిర్వహించారు. వీపీఆర్ ఫౌండేషన్ చీఫ్ కో ఆర్డినేటర్ నేత్ర ప్రోగ్రాం ఇన్‌చార్జ్ ఎన్.శంకర్ పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 350 మంది నేత్ర వ్యాధులు ఉన్న వారు హాజరయ్యారు. వారికి అధునాతన పరికరం ద్వారా పరీక్షలు జరిపి అవసరమైన 170 మందికి కళ్ళజోలను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల తెలుగు దేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి వనిపెంట వెంకటసుబ్బారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఈ ప్రాంతం మెట్ట ప్రాంతం అని పేదరికంతో ఉందని ఉద్దేశంతో ఈ ప్రాంతవాసులు కంటి సమస్యలతో సతమతమవుతున్నారని గ్రహించి ఈ ప్రాంతవాసులకి కంటి వెలుగును ప్రసాదించాలని ఉద్దేశంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేదల సేవయే లక్ష్యంగా నేత్ర వాహనాన్ని సమకూర్చి ఉచితంగా కంటి సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల పేద ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి నరసప్ప నాయుడు గాలి రామ్మోహన్ నాయుడు ఉప సర్పంచ్ చీమల విజయభాస్కర్‌రెడ్డి దిద్దిగుంట శ్రీనివాసులురెడ్డి కేఎస్ నాయుడు ఆనంగి రమణయ్య ఎన్నపల్లి పెంచలరావు పలసాని నరసింహారెడ్డి చెరుకూరి సురేష్ స్థానిక నాయకులు హాజరయ్యారు.

# పెనుబర్తిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పెనుబర్తి గ్రామంలో 10లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 370 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పెనుబర్తి గ్రామ అభివృద్ధికి 2కోట్ల 73లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే మాటకు కట్టుబడివుండే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తోడుగా, అండగా ఉంటామని పేర్కొన్నారు. ఇంతమంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, ఎన్‌టిఎస్ ఛానల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్ ఏలూరు శివయ్య నాయుడు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌చార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, కో క్లస్టర్ ఇన్‌చార్జ్ కాకుపల్లి శివకుమార్, టిడిపి నాయకులు పల్లంరెడ్డి భాస్కర్ రెడ్డి, చిరమణ శ్రీనివాసులు రెడ్డి, సుమంత్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, పుచ్చలపల్లి శ్రీనివాసులు రెడ్డి, వాసిరెడ్డి రవీందర్ రెడ్డి, చిట్టేటి రవీంద్ర రెడ్డి, చింతలపల్లి సుధాకర్ రెడ్డి, విజయరామి రెడ్డి, అనుమలశెట్టి రమేష్, ముంగర విష్ణు కుమార్ యాదవ్, పోలయ్య, అలగల మల్లికార్జున, పెంచలయ్య, నాగేంద్ర, మణి, జగబత్తిన రవి, జగబత్తిన ప్రసాద్, తిర్మెర్సి ప్రభాకర్, మారంరెడ్డి శేఖర్‌రెడ్డి, తాండ్ర పెంచలయ్య, తాండ్ర పోలయ్య, తాండ్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు మాజీ మేయర్ లేఖ

- ఢిల్లీకి వెళ్లేందుకు సన్నాహాలు
- నాలుగో రోజుకు చేరిన గిరిజన సంఘాల ? ఐక్యవేదిక రిలే నిరాహార దీక్ష
- ప్రభుత్వ తీరుపై గిరిజన నేతల ఆగ్రహం




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి లేఖ రాసారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గిరిజనులకు కల్పించిన హక్కులకు తూట్లు పొడుస్తున్న విధానాన్ని లేఖలో వివరించారు. ఒక పథకం ప్రకారం తనపై అవిశ్వాస తీర్మానం ఏర్పాటుచేసి, గిరిజన మహిళను ఘోరంగా అవమానపరిచారని తెలిపారు. కుట్రపూరీతంగా ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు గిరిజనుల హక్కులను హరిస్తున్న విధానాన్ని లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి తనకు జరిగిన అన్యాయంపై ఢిల్లీ పెద్దలను కలిసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీపడే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. గిరిజనుల పట్ల ప్రభుత్వం చూపుతున్న చులకన భావాన్ని ఢిల్లీ నేతలకు ఆమె వివరించనున్నారు. అవసరమైతే దేశవ్యాప్తంగా గిరిజన నేతలను కలిసి గిరిజన హక్కులను కాలరాస్తున్న వారిపై ఫిర్యాదు చేయనున్నారు. నగరపాలక సంస్థ నూతన మేయర్ ఎంపికపై వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘాల ఐక్యవేదిక చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారంతో నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గిరిజన నేతలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. అనంతరం గిరిజన నేతలు గిరిజన సంఘాక్షేమ సంఘం నేతలు బిఎల్ శేఖర్, తలపల జయవర్ధన్, చేవూరు శ్రీనివాసులు మాట్లాడుతూ గత మేయర్ పై అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేసి ఒకటిన్నర నెల కావస్తున్న ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. కేవలం గిరిజన మహిళ కాబట్టి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు గందల్ల రమేష్, యాకసిరి మురళి, ఏకుల సుధీర్ పాల్గొన్నారు.



## పైప్‌లైన్ పనులు పరిశీలించిన కార్పొరేటర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్ మన్సూర్ నగర్ దగ్గర జరుగుతున్న తాగునీటి పైప్లైన్ పనులను ఆ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో తాగునీటి సమస్య లేకుండా మరమ్మతులు చేయించారు. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఆదేశాలు మేరకు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పైప్లైన్ పనులు చేయించడం జరిగిందన్నారు.

## ఆక్రమిత ఇళ్లను తొలగించిన అధికారులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని కొండాయపాలెం, ఇస్కాన్ సిటీ నుండి హనుమాన్ జంక్షన్ మధ్యన ఉన్న పార్క్ ఏరియాలో అనధికారికంగా ఆక్రమిత స్థలంలో నిర్మించిన 6 ఇళ్లను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు మంగళవారం తొలగించారు. ఈ అనధికార నిర్మాణాల తొలగింపు కార్యక్రమం టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ రఘునాధరావు, ఏసీపీ వేణు, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ మురళి నేతృత్వంలో నిర్వహించారు. పట్టణ అభివృద్ధి నిబంధనల ప్రకారం, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, పార్క్ ఏరియాను ప్రజలకు అందుబాటులో ఉంచే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకొని, సిబ్బంది సమన్వయంతో ఈ అనధికార నిర్మాణాల తొలగింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. భవిష్యత్తులో కూడా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూములు, పార్కులు, రహదారులు వంటి ప్రజా ఆస్తులపై జరిగే అనధికార ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. నగర ప్రజలు పట్టణ అభివృద్ధి విభాగం వారి నిబంధనలను గౌరవించి, అనధికార నిర్మాణాలకు పాల్పడవద్దని ఈ సందర్భంగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

### బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే..

# గౌరవం ఉంటుంది



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉద్యోగులు బాధ్యతాయుతంగా తన విధులను నిర్వహించినట్లయితే తగిన గుర్తింపు గౌరవం కలుగుతుందని తహసిల్దార్ ఎస్‌డి హమీద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఛాంబర్‌లో ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అలసత్వం లేకుండా పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని అదేవిధంగా తగిన గౌరవం ఉంటుందన్నారు అందులో భాగంగానే ఈ కార్యాలయ ఆర్ఐ ఎస్‌కె ఇమ్రాన్ ఖాన్ తన విధుల్లో చూపించిన బాధ్యతాయుత ప్రవర్తనకు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం ఉత్తమ ఆర్ఐగా అవార్డు అందజేసిందన్నారు. అదేవిధంగా ఇతర ఉద్యోగులు కూడా తమ మిత్రులను బాధ్యతాయుతంగా చేసి ప్రజల ప్రభుత్వ గుర్తింపును పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీసీ డ్రైన్ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం 20వ డివిజన్‌లోని 20/3 వార్డ్ సచివాలయం పరిధిలోని నక్కలగుంట, 20/4 సచివాలయం పరిధిలోని షార్ కాలనీలో 240 పనులలో భాగంగా జరుగుతున్న సీసీ డ్రైన్ పనులను 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్‌బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ నాయకులు పోతురాజు రవి, మాస శ్రీనివాసులు కార్యకర్త ముంగమూరు విష్ణు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను అర్జీలు స్వీకరించిన ఇన్‌చార్జ్ మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక 3, 10, 39, 48 వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించారు. 3వ డివిజన్ మధురానగర్ ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి.నారాయణ ఆదేశాల మేరకు నగర నియోజకవర్గంలో ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో మౌలిక వసతులు, రోడ్లు, విద్యుత్ విధి దీపాల ఏర్పాటు, డ్రైను కాలువల నిర్మాణం తదితర అంశాలతో పాటు నూతన పెన్షన్లు, ఇంటి స్థలాలకు పెద్ద ఎత్తున వినతులు వస్తున్నాయని తెలిపారు. అయితే నూతన పెన్షన్లు, ఖాళీ స్థలాల మంజూరు అంశాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయం పై ఆధారపడి ఉంటుందని, మౌలిక వసతుల కల్పన వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని మేయర్ తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గాన్ని నాలుగు జోన్లుగా విభజించి నలుగురు స్పెషల్ ఆఫీసర్లను ప్రజా దర్బార్ నిర్వహణకు ప్రత్యేకంగా నియమించామని, ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందుకున్న వినతులను అత్యంత పారదర్శకంగా, నిర్దేశించిన సమయంలోపుగా పూర్తి చేసేందుకు స్వయంగా మంత్రి నారాయణే పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంక్రాంతి కళ్యాణ్, పొత్తూరి శైలజ, మామిడాల మధు, స్పెషల్ ఆఫీసర్ శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే సింహపురి స్మార్ట్ సిటీ

## కార్మికుల బతుకులు మాత్రం అస్తవ్యస్తం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో యావత్తు కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం తెల్లవారు జాము 5:30 గంటల నుండి పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగానున్న వెహికల్ షెడ్ నుండి ములుముడి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన మున్సిపల్ కార్మికులు నిర్వహించిన ఈ ర్యాలీకి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్, డివైఎఫ్ఐ, ఐద్వా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ప్రతిష్ఠాత్మకమైన కార్మిక వర్గ పోరాటానికి ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వేదికగా నిలవబోతున్నదని అన్నారు. అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, యజమానులకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం మార్చడం సిగ్గుపడాల్సిన చర్య అని అన్నారు. పనిముట్లు గ్లౌజులు చెప్పులు నూనెలు లాంటి వస్తువులు కూడా కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. సమ్మె కాలం జీతం ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి సమ్మె విరమించిన తర్వాత మాట తప్పారని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో యావత్తు కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సౌత్‌మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ లెప్రసీ ఎయిడ్స్ అండ్ ట్యూబర్క్యులోసిస్ ఆఫీసర్ డాక్టర్ ఖాదర్‌వలి పాల్గొనడం జరిగింది. అలాగే ఆశా కార్యకర్తలను, ఏఎన్ఎంలకు, సూపర్వైజర్ల లకు, అన్ని కార్యక్రమాలపై సమీక్ష, ఆల్ నేషనల్ ప్రోగ్రామ్స్ మీద అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన రాష్ట్రాన్ని కుష్టురహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం 'స్పర్శ' లెప్రసీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసి నదిగా సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ అర్షద్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల నెలవారీ సమావేశాలు గ్రామ ఆరోగ్య సేవల పర్యవేక్షణ, (సమీక్ష), ఈ సమావేశాల్లో మాతా శిశు సంరక్షణ, టీకాలు, సీజనల్ వ్యాధులు, రికార్డుల నిర్వహణ, గ్రామ ఆరోగ్య అవగాహన అంశాలపై చర్చించడం జరిగిందని తెలియజేశారు. అలాగే పీహెచ్‌లో ఆశా కార్యకర్తల సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని గ్రామాలలో చేపట్టిన ఆరోగ్య సర్వేలు, గర్భిణీలు, బాలింతలు, టీకాల పంపిణీ గురించి ఈ సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య సేవలు గురించి గర్భిణీలను సకాలంలో గుర్తించి, ఆసుపత్రి ప్రసవాలకు (ఇన్స్టిట్యూషనల్ డెలివెరీస్) ప్రోత్సహించడంపై చర్చ, అవగాహన, నివారణ సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడం, దోమతెరల వాడకం, పరిశుభ్రత పాటించేలా చేయడం వంటి అంశాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు బయోటెక్నాలజీ కీలకం : వీసీ




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ బయోటెక్నాలజీ సదస్సు మంగళవారం ఘనంగా ముగిసింది. కేంద్ర ప్రభుత్వ పీఎం-ఉషా (పిఎం-ఉష) పథకం నిధులతో 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇన్నోవేషన్స్ అండ్ ఇంటిగ్రేషన్స్ ఇన్ బయోటెక్నాలజీ' పేరిట ఈ సదస్సును ఫిబ్రవరి 2, 3వ తేదీలలో నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో బయోటెక్నాలజీ ఆవిష్కరణలు కీలకమని తెలిపారు. ఆరోగ్య భద్రత, మానవ మనుగడకు ఈ రంగం అత్యంత అవసరమని పేర్కొంటూ, యువ పరిశోధకులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత పరిశోధనాత్మక దృక్పథం పెంపొందించడంలో ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు దోహదపడతాయని తెలిపారు. గ్రీన్ ఎకానమీ అంబాసడర్ శ్రీ లింగుట్ల జయరాములు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో బయోటెక్నాలజీ పాత్రను వివరించారు. దేశ, విదేశాలకు చెందిన శాస్త్రవేత్తలు పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించగా, పాల్గొన్న వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం మాజీ మేయర్ భానుశ్రీతో కలిసి పతే ఖాన్ పేట సిపిఎం హై స్కూల్ ప్రాంతంలో జరుగుతున్న డ్రైన్ కాలువల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. డ్రైను కాలువల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా నిర్మాణదారులు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. డ్రైను కాలువల నిర్మాణంలో మురుగునీటి ప్రవాహం సాఫీగా పల్లం వైపు పారుదల జరిగేలా నిర్దేశించిన ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మురుగునీరు సాఫీగా పోయే విధంగా ఉండాలి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక కెవిఆర్ పెట్రోల్ కస్తూరి దేవి స్కూల్ వద్ద జరుగుతున్న డ్రైన్ కాలువ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. డ్రైను కాలువల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా నిర్మాణదారులు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. డ్రైను కాలువల నిర్మాణంలో మురుగునీటి ప్రవాహం సాఫీగా పల్లం వైపు పారుదల జరిగేలా నిర్దేశించిన ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, ప్లానింగ్ శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ముందస్తు నిర్ధారణ ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముందస్తు స్క్రీనింగ్, జీవనశైలి మార్పుల ద్వారా అనేక క్యాన్సర్లను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్జికల్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ, 'ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే శస్త్రచికిత్స ద్వారా పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. బ్రెస్ట్, నోటి, గర్భాశయ క్యాన్సర్లలో రెగ్యులర్ స్క్రీనింగ్ అత్యంత అవసరం' అని అన్నారు. మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ల బృందం మాట్లాడుతూ.. 'ఆధునిక కీమోథెరపీతోపాటు టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి చికిత్సలు అందుబాటులో ఉండటంతో క్యాన్సర్ చికిత్స ఫలితాలు గణనీయంగా మెరుగయ్యాయి' అని తెలిపారు. రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ లోకేశ్వరి మాట్లాడుతూ.. 'అత్యాధునిక రేడియేషన్ సాంకేతికతలతో క్యాన్సర్ కణాలను ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకుని చికిత్స చేయడం ద్వారా దుష్ప్రభావాలు తగ్గుతున్నాయి' అని వివరించారు.

# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : డైరెక్టర్ అబ్బూరి

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రైతులను అన్ని విధాల ఆదుకొని వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు తెలిపారు. మంగళవారం ఏఎస్ పేట మండలం లోని వేల్పుల గుంట, జమ్మవరం గ్రామాలలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో రీ సర్వే జరిగిన గ్రామాలలోని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల తహసిల్దార్ కె.అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆత్మకూరు ఆర్డీవో బి.పావని, రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేల్పుల గుంట గ్రామంలో సుమారు 1600 ఎకరాలకు సంబంధించి 222 పట్టాదారు పాసుపుస్తకాలు, జమ్మవరం గ్రామంలోని 302 పట్టాదారు పాస్ పుస్తకాలు ఆర్డీఓ పావని రాష్ట్ర డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు చేతులమీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో బి.పావని మాట్లాడుతూ.. రి సర్వే జరిగిన గ్రామాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎలాంటి తప్పిదాలు లేకుండా ఇబ్బందులకు గురికాకుండా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ డైరెక్టర్ మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడుతూ.. రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు రైతుల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించేందుకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మీ భూమి మీ హక్కు ద్వారా రైతులకు సంపూర్ణ భూ యాజమాన్య హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతులకు పూర్తి హక్కులతో రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందించిన ఘనత టిడిపి ప్రభుత్వం దేనిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులు ఆనందోత్సాహాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో వేల్పులకుంట సర్పంచ్ పత్తిపాటి వెంగయ్య జమ్మవరం టిడిపి నాయకులు పైడి శ్రీనివాసులు వీఆర్వోలు చంద్రమౌళి కే.నరేష్ కృష్ణ ప్రసాద్ హరి బాబు మండల సర్వేయర్ షేక్ అజీజ్ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# బీజేవైఎం రాష్ట్ర నేతలు నరేష్, అశోక్‌లకు సన్మానం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేవైఎం రాష్ట్ర నేతలకు ఘన సన్మానం భారతీయ జనతా పార్టీ యువజన విభాగం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుత్తా. అశోక్ నాయుడు రాష్ట్ర సహాయ కోశాధి కారి మురగ నరేష్‌లకు బిజెపి రాష్ట్ర నేతలు శాలు వాలు, పుష్పగుచ్చాలు, స్వీట్స్ అందించి ఘనంగా సన్మానించారు నగరంలోని మూలపేట బిజెపి కార్యాలయంలో నరేష్, అశోక్‌నాయుడు మాట్లా డుతూ.. తమపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర పార్టీ పదవులను అప్పజెప్పడం జరిగిందని తాము పార్టీ సిద్ధాంతాలకు నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి తమ సాయిశక్తుల కృషి చేస్తా మని తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు తీసుకొస్తున్నటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రజా సంక్షేమ పథకాలను చిట్టచివరి లబ్ధిదారునికి చేరే వరకు పని చేస్తామన్నారు. అలాగే సమాజంలో పెచ్చు మీరు పోతున్న ర్యాగింగ్, డ్రగ్స్, డ్రింక్, డాన్స్ తదితర త్రీడీ కల్చర్ను అలవాట్లను వ్యతిరేకంగా చైతన్యవంతమైనటువంటి కార్యక్ర మాలు తీసుకొని విద్యార్థి యువతను చెడు నడ తకు పోకుండా కాపాడుకుంటామని రాష్ట్రంలో మత్తు పదార్థాలు గంజాయి మద్యం, గుట్కా ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని జాతీయ భావాలు నైతిక విలువలు దేశభక్తి తదితరాలను వారికి అలవాటు చేస్తామని క్రీడా, సాంస్కృతిక, సామాజిక, రాజకీయ రంగాల పట్ల యువతను చైతన్యం తెచ్చి విశేషంగా ఆకర్షిస్తామని ఆ రకంగా వారికి శిక్షణ ఇస్తామని తెలియజేశారు. అలాగే తమని ఇంత పెద్ద ఎత్తున సన్మానించిన పెద్దలందరికీ పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల. రాజేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భారత్ కుమార్ యాదవ్, నమామే గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, బిజెపి లీగల్ సెల్ నాయకులు రంగరాజన్, పేటేటి భాస్కర్, న్యాయవాది పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు నాగేంద్ర సింగ్, ప్రస్తుత మండల అధ్యక్షురాలు పద్మావతి, మండల కార్యదర్శి చిట్టిబాబు, కుమార్, మాజీ జిల్లా కార్యదర్శి చిలక. ప్రవీణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు. నవీన్, మండల బిజెపి ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ, సుబ్బారావు, మండల మహిళా కార్యదర్శి మనోశ్రావ్య, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి నాగలక్ష్మి, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు నియమాలను అనుసరించి ఇంటర్ ప్రాక్టికల్స్

## ఆకస్మిక తనిఖీల్లో ఆర్ఐఓ టి.వరప్రసాద్ సంతృప్తి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విజ్ఞాన్, కాకతీయ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ) మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరుపై ఆయన పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో పాటిస్తున్న సమయపాలన, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు, ప్రయోగాల పరికరాల ఏర్పాటు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన నిశితంగా పరిశీలించారు. అన్ని కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరుగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 130 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో ఈనెల ఒకటో తేదీ నుంచి ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం 21,952 మంది విద్యార్థులు హాజరవుతున్నారని వివరించారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలను పక్కాగా నిర్వహిస్తున్నామని, ఎక్కడా నిర్లక్ష్యం తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో సిబ్బంది ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని, అవసరమైన చోట్ల ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ తనిఖీల సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు కె.లక్ష్మీనారాయణ, ఏ.సుబ్బారావు, జి.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## బండారుపల్లిలో కరెంటోల్ల జనబాట



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కరెంటోల్ల జన బాటలో భాగంగా ఆత్మకూరు మండలం బండారుపల్లి గ్రామాన్ని మంగళవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యం లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు ఏడిఈ చినస్వామి నాయక్ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ సిబ్బంది గ్రామంలో పర్యటించి విద్యుత్ వినియోగదారులతో మాట్లాడారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి గ్రామంలోని పలు విద్యుత్ సమస్యలను గ్రామస్తుల ను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని ఏడిఈ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా పరిస్థితిని ఆయన పరిశీలించారు. రూరల్ ఏఈ గంగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణ విషయంలో రాజీ లేదు : సీఐ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో మంగళ వారం ఉదయం నుండి పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణపై స్థానిక సీఐ జి.గంగాధర్ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో డిఎస్పి కే.వేణుగోపాల్ సూచనలతో ఆత్మకూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సీఐ తెలిపారు. పట్టణంలో నిర్దిష్టంగా కేటాయించిన ప్రదేశాలలోనే ఆటోలను, స్కూటర్లను ఇతర వాహనాలను నిలుపుదల చేయాలని ప్రధాన వీధిలో రోడ్డుకు అడ్డంగా రోడ్డు మార్జిన్ దాటి వాహనాలు నిలపరాదని అలా ఆదేశాలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా సీఐ తెలిపారు. ఆర్టీసీ డిపో నుండి సత్రం సెంటర్ వరకు తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. మున్సిపల్ బస్టాండ్ వద్ద ఆటో కార్మికులకు దీనిపై అవగాహన కల్పిస్తూ క్రమ పద్ధతిలో ఆటోలు ఉంచుకోవాలని సూచిం చారు. అలాగే ఆత్మకూరు పట్ల ప్రజలు కూడా వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపకుండా నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచుకోవాలని పోలీసుల ఆదేశాలను అనుసరించాలని తెలిపారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే వారిపై కేసును నమోదు చేస్తామని గంగాధర్ తెలిపారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా గుర్తించాలి



**బుచ్చిరెడ్డి పాళెం, మేజర్‌న్యూస్ :** ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్క్ ర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని నాలుగు లేబర్ కోర్టు లను రద్దుచేసి, చట్టబద్దమైన సౌకర్యాలు కల్పించాలనే తదితర డిమాండ్‌లతో కేంద్ర కార్మికసంఘాల పిలుపు మేరకు ఈనెల 12వ తేది జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఆశావర్కర్లందరూ పాల్గొంటారని తెలియజేస్తూ మండల సిఐటియు ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ పిహెచ్‌సి డా. మనోజ్‌కి సమ్మె నోటీసు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాధయ్య, చల్లకొలుసు మల్లికార్జున, ఆశావర్కర్లు వెంకటరమణ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# పెనుబర్తిలో చంద్రన్న విద్యుత్ వెలుగులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పెనుబర్తి గ్రామంలో 1.80 కోట్ల రూపాయల వ్యయంతో చంద్రన్న విద్యుత్ వెలుగులు త్రీఫేస్ కరెంట్ పనులు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 370కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చేసేందుకు త్రీఫేస్ కరెంట్ పనుల ద్వారా నిర్విరామంగా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మాటకు కట్టుబడివుండే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తోడుగా, అండగా ఉంటామని పేర్కొన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయ సహకారాలతో ఎన్నడూ లేనివిధంగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటుసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీందర్ రెడ్డి, వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, ఎన్‌టిఎస్ ఛానల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్ ఏలూరు శివయ్య నాయుడు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, కో క్లస్టర్ ఇంచార్జ్ కాకుపల్లి శివకుమార్, టిడిపి నాయకులు పల్లం రెడ్డి భాస్కర్ రెడ్డి, చిరమణ శ్రీనివాసులు రెడ్డి, సుమంత్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, పుచ్చులపల్లి శ్రీనివాసులు రెడ్డి, వాసిరెడ్డి రవీందర్ రెడ్డి, చిట్టేటి రవీంద్ర రెడ్డి, చింతలపల్లి సుధాకర్ రెడ్డి, విజయరామి రెడ్డి, అనుమలశెట్టి రమేష్, ముంగర విష్ణు కుమార్ యాదవ్, పోలయ్య, అలగల మల్లికార్జున, పెంచలయ్య, నాగేంద్ర, మణి, జగబత్తిన రవి, జగబత్తిన ప్రసాద్, తిర్మెర్సి ప్రభాకర్, మారంరెడ్డి శేఖర్ రెడ్డి, తాంద్ర పెంచలయ్య, తాంద్ర పోలయ్య, తాంద్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీలో 12కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆత్మకూరు మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి సుమారు రూ.12 కోట్ల ప్రభుత్వ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పురపాలక శాఖ ద్వారా ఇప్పటికే రూ.5 కోట్ల నిధులు మున్సిపాలిటీకి కేటాయించామని పేర్కొన్నారు. అలాగే, మున్సిపాలిటీ పరిధిలో డ్రైన్ల నిర్మాణానికి నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి రూ.2 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. ఆత్మకూరు బైపాస్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ ఏర్పాటు కోసం మంత్రి నారాయణ రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం మరో రూ.3కోట్లు నిధులు కూడా త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ.6 కోట్ల 30 లక్షలతో బైపాస్ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేవైఎం కోస్తా జోన్ ఇన్‌చార్జ్‌గా లెక్కల రాజశేఖర్ రెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా కోస్తా జోనల్ ఇన్చార్జిగా నెల్లూరు నగరానికి చెందిన లెక్కల రాజశేఖర్ రెడ్డి ప్రియమిత్రులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సునీల్ రెడ్డి మంగళవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కమిటీలో ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాకు చెందిన యువనాయకుడు లెక్కల రాజశేఖర్ రెడ్డికి కీలక బాధ్యతలు దక్కాయి. యువమోర్చా కోస్తా జోన్-3 ఇన్‌ఛార్జ్‌గా ఆయన్ను నియమిస్తూ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థి దశ నుంచే రాజశేఖర్ రెడ్డి జాతీయ భావజాలంతో పనిచేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించి విద్యార్థి సమస్యలపై అలు పెరుగు గాని పోరాటాలు చేశారు. 2014 నుండి భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కరోనా కష్టకాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, పార్టీ ఆదేశాల మేరకు వింజమూరు జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి, క్లిష్ట పరిస్థితుల్లోనూ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఇంతటి కీలక బాధ్యతను అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, నాగోతు రమేష్ నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా యువమోర్చాను గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తాననీ,కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నియామకం పట్ల జిల్లాలోని పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## సచివాలయాలను సందర్శించిన ఎంపీడీఓ

**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలంలోని అనంతపురం పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఎంపీడీవో కే.ప్రత్యూష మంగళవారం పరిశీలించారు. అనంతరం క్రాకుటూరు సచివాలయాన్ని సందర్శించి (యుఎఫ్ఏ) సర్వేపై సచివాలయ సిబ్బందితో మాట్లాడి సర్వే జరుగు విధానాన్ని పరిశీలించారు. అనంతరం క్రాకుటూరులోని ఉపాధి హామీ పనులను పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి ఇంటి పన్నులను సక్రమంగా వసూలు చేయాలని తెలిపారు. పంచాయతీలలోని ప్రజలకు ఎక్కడ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు.



## వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వెలిగొండ ప్రాజెక్టు రూ.3500 కోట్ల నిధులు మంజూరు చేస్తే నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాలకు సంబంధించి సుమారు4.40 లక్షల ఎకరాలకు సాగు నీరు, తాగునీటి అవసరాలు తీరుతాయని వెనుకబడిన ప్రాంత అభివృద్ధి వేదిక రాష్ట్ర నాయకుల మాదాల శ్యాశీ ప్రసాద్ ఉన్నారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హర్షద్ అహ్మద్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జరగబోయే బడ్జెట్ సమావేశాలలో ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మట్టే హరి నారాయణ, నాగార్జున, చంచల ఓబయ్య, నిఖిల్‌లు పాల్గొన్నారు.

## ఆక్వా సాగు చేయాలంటే రిజిస్ట్రేషన్ చేసుకోండి

● జిల్లా మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు కే.శాంతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆక్వా సాగు చేయాలంటే తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు కే శాంతి ఆక్వా రైతులకు సూచించారు. మంగళవారం బ్రహ్మ దేవి గ్రామ సచివాలయంలో ఆక్వా రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధానంగా ఆక్వా రైతులు ప్రభుత్వ ప్రయోజనాల పొందాలంటే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉందని సంయుక్త సంచాలకులు తెలిపారు. అదేవిధంగా పనిచేస్తున్న కార్మికులకు కూడా భీమా సౌకర్యం వచ్చే విధంగా ఇన్సూరెన్స్ చేయించాలని సంయుక్త సంచాలకులు అన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అధికారులు చాంద్ బాషా, సహాయకులు తదితరులు పాల్గొన్నారు

## మట్టి నమనాలపై అవగాహన కార్యక్రమం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంలో మట్టి నమూనాల పట్ల సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసాయ శాఖ నిర్వహించింది. బ్రహ్మదేవిలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయం మేనేజర్ కన్నయ్య, స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి సంయుక్తంగా ఈ అంశం పైన అవగాహన కల్పించారు. అనంతరం అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడారు. డ్రోన్ల ద్వారా పంట పొలంలో మందులు పిచికారి చేసే అవకాశం ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపనకు విచ్చేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం గ్రామంలో సబ్ స్టేషన్‌కు పక్కనున్న లేఅవుట్‌లో విద్యుత్ కు సంబంధించిన డిఈఈ, ఈఆర్‌వో ఆఫీస్‌కు శంకుస్థాపన చేయుటకు సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విచ్చేయుచున్నారని మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. బుధవారం 10 గంటలకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అందరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.

## వృథాగా పోతున్న..
# పంచాయతీ నీరు



- పట్టించుకోని పాలకులు, అధికారులు
- మురికి నీరు, బోరు నీరు కలుస్తున్నాయని గ్రామస్తుల ఆవేదన
- అయోమయంలో గ్రామస్తులు

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** చుక్క నీటి కోసం ఎంతోమంది ప్రజలు నీరు దొరక్క అల్లాడుతుంటే ఇక్కడ మాత్రం నీరు వృథాగా పోతున్న పట్టి పట్ట నట్లుగా పంచాయతీ పాలకులు అధికారులు వ్యవ హరించడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అది ఎక్కడో కాదండోయ్ మండల కేంద్రమైన వరికుంటపాడులోనే ఈ తతంగం అంతా జరుగుతోంది. వరికుంటపాడులోని శ్రీ కోదండరామస్వామి దేవాలయం వెనక వైపు ఉన్న మంచినీటి బోరు వద్ద బోరు పైపు పగిలి గత రెండు మూడు రోజుల నుంచి నీరు వృథాగా పోతున్నాను పాలకులు పట్టించుకోకుండా వ్యవ హరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు అదేవిధంగా గత నాలుగైదు నెలల నుంచి అదే గొందిలో కులాయి పైపు లీక్ అవ్వడం పక్కనే ఉన్న ఇంటిలో నుంచి మురికి నీరు కూడా అక్కడ నుంచే వెళ్లడంతో కుళాయి నీరు మురికి నీరు ఒక్కటై పులైన్ల గుండా ఇండ్లలోకి వస్తున్నాయని ఆ నీరు త్రాగడంతో జబ్బుల బారిన పడుతు న్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు పాలకులకు అధికారులకు చెప్పినను పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. పక్కనే మురికి కాలువ ఉండడంతో ఆ మురికి నీరంతా బోరులోకి ఊటగా చేరి నీరు కలుషితమై పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. బోరు గుండా వచ్చేటువంటి నీరు మొత్తం అక్కడే వృథాగా పోతుండడంతో నీరు ఇల్లలోకి రాకపోవడంతో నీటి కోసం పలువురు ప్రజలు నీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఎండ్ల కాలం సమీపిస్తున్న దృశ్య పంచాయితీలలో మొదటి ప్రాధాన్యతగా త్రాగునీటికి నిధులు కేటాయిం చాల్సి ఉండగా మట్టి పనులకు నిధులను వృధా చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వృధాగా పోతున్నటువంటి నీటిని ఆపుదాల చేసి మురికి నీరు కూడా పైపులైన్లోకి రాకుండా కట్టడి చేయాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

## పొగ మంచుతో డేంజర్ బెల్స్..



- దట్టంగా కమ్మేస్తున్న పొగ మంచు
- పెరుగుతున్న చలి తీవ్రత
- అసౌకర్యాల నడుమ పాదచారులు, వాహనదారులు
- ఫాగ్ లైట్లు వాడాలంటూ అధికారుల సూచనలు

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల వల్ల దట్టంగా వెదజల్లుతున్న పొగ మంచు డేంజర్ బెల్స్‌ను తలపిస్తుంది. నెల్లూరు జిల్లాలోని పట్టణ, మున్సిపాలిటీ లతోపాటు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం మంగళవారం తెల్లవారుజాము నుంచే దట్టంగా కమ్మేసిన పొగమంచు ప్రభావంతో చలి తీవ్రతను ఎదుర్కోవాల్సి వచ్చింది. జాతీయ రహదారులపై దట్టంగా పరుచుకున్న పొగ మంచు వల్ల రోడ్లపై ఎదురుగా వచ్చే దృశ్యమానత తగ్గింది. ఉదయం 10.గంటల వరకు మంచు ప్రభావం తగ్గకపోవటంతో వాహనదారులు, పాఠశాలలు, రోజువారి కూలీలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. ఓవైపు పొగమంచు ప్రభావంతో మామిడి పూత మాడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చలి పంజాకు తోడు మంచు మేఘాలతో పల్లెలు, పట్టణ ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్ళతోపాటు రోడ్లపై జనజీవనం మందగించింది. పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ఫాగ్ లైట్లు ఉపయోగించాలని అధికారులు సూచిస్తున్నారు.

## జంగిల్ క్లియరెన్స్ పనులు పరిశీలించిన కార్పొరేటర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాలుమేరకు, ముస్లింల పవిత్ర పండుగ షబ్బే బరాత్ సందర్భంగా ముస్లిం బరియలు గ్రౌండ్‌లో జంగిల్ క్లియరెన్స్ పనులు 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడినరసింహ గిరి మంగళవారం చేయించారు. అలాగే అక్కడ వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు చేపట్టారు.

## ప్రశంస పత్రాలు అందజేత




**కలిగిరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఎరుకలరెడ్డిపాలెం, ఏపీనాపి, రావులకొల్లు పంచాయతీలలో పంచాయతీ అభివృద్ధి అధికారులుగా విధు లు నిర్వహిస్తున్నటువంటి హరితరెడ్డి, ముతహర్, గడ్డం నరేంద్రలకు వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేసినందుకు నెల్లూరు జిల్లా పంచా యతీరాజ్ అధికారుల ద్వారా ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.ప్రత్యూష వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## వీఎస్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు అరుదైన గౌరవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమాల్లో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొని విశేష గుర్తింపు పొందారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 200 మంది వాలంటీర్లలో వీఎస్‌యూ నుంచి ముగ్గురు ఎంపిక కావడం గర్వకారణం. డీకేడబ్ల్యూ కళాశాలకు చెందిన కే.స్నేహభవాని రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనగా, బి.శ్రావణి కుమారి, జ్వాల ఆదిత్య ప్రత్యేక అతిథులుగా వేడుకలను వీక్షించారు. వాలంటీర్ల సేవా నిబద్ధతను వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత తదితరులు అభినందించారు.

# ప్రభుత్వం కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు చేరాలి

### రాష్ట్ర శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ జోగేశ్వరరావు




**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయిస్తున్న ప్రతి రూపాయిని కూడా ప్రజలకు చేరువ చేయడమే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ ప్రధాన లక్ష్యమని కమిటీ చైర్మన్ వి.జోగేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ వి.జోగేశ్వరరావుతో పాటు సభ్యులు మద్దిపాటి వెంకటరాజు, పాశం సునీల్‌కుమార్, వీవీ సూర్యనారాయణరాజు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, అసిస్టెంట్ సెక్రటరీ భిక్షం, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. సమావేశంలో తొలుత జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ కేటాయింపులు, ఖర్చుల వివరాలను ఆయా శాఖల అధికారులు కమిటీ సభ్యులకు వివరించారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ సంక్షేమ శాఖలు, డీఆర్‌డిఎ, మెప్మా, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇరిగేషన్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు తమ శాఖలకు సంబంధించిన బడ్జెట్ వినియోగంపై సమగ్రంగా వివరించగా, కమిటీ సభ్యులు చర్చించారు. సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. జిల్లాలో శాఖల వారీగా ఎంత బడ్జెట్ విడుదలైంది, ఎంత మేర ఖర్చు జరిగింది అనే అంశాలపై సమగ్రంగా కమిటీ అధ్యయనం చేస్తుందన్నారు. జిల్లాలో ఏ పథకానికి ఎక్కువ డిమాండ్ ఉందో గుర్తించి, ఆ పథకానికి అధికంగా నిధులు విడుదల అయ్యేలా ఎస్టిమేట్స్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని చెప్పారు. జిల్లా స్థాయి నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ శాసనసభ వరకు చేరుతుందని, దాని ద్వారా జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు మరింత అవకాశం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వివరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ జోగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులపై సమగ్ర వివరాలతో బుక్‌లెట్ తయారు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన బడ్జెట్ కేటాయింపులపై సమీక్ష నిర్వహించామని, అధికారులు పూర్తిస్థాయిలో బడ్జెట్‌ను ఖర్చు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, పాఠశాల భవనాల పరిస్థితి సంతృప్తికరంగా లేదన్న అంశాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం పరిశీలించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ప్రతి రూపాయి ఉపయోగపడేలా ఎక్కడ అవసరమో అక్కడే నిధులు ఖర్చు చేయాలని, పథకాల ద్వారా పేదలకు ఎంతమేర లాభం చేకూరుతోందో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. కమిటీ సభ్యులు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ.. బడ్జెట్‌ను కేవలం ఖర్చు చేయడమే కాకుండా, ఆ ఖర్చుతో ప్రజలకు ఎంతమేర మేలు జరుగుతోందో కూడా అధికారులు అధ్యయనం చేయాలని సూచించారు. చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ ఫలాలు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అమలవుతున్న కార్యక్రమాల ద్వారా సమాజానికి వాస్తవ ప్రయోజనం కలగాలన్నారు. కమిటీ సభ్యులు, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. చేసిన ప్రతి ఖర్చుకు స్పష్టమైన లెక్కలు చూపాల్సి ఉంటుందన్నారు. అన్ని రంగాల్లో అనుభవం కలిగిన సభ్యులతో కూడిన ఈ ఎస్టిమేట్స్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ తప్పిదాలు జరగకుండా పర్యవేక్షణ చేస్తోందని తెలిపారు. హాస్పిటల్స్, పాఠశాల భవనాల పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. వెంకటగిరి నియోజకవర్గంలోని ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల కూల్చివేతకు నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. అలాగే అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని సూచించారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా తమ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురవుతోందని, బడ్జెట్ కేటాయింపుల్లో ఉదయగిరికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గండిపాలెం ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి మెట్టప్రాంత రైతులకు అండగా నిలవాలని, సాగునీటి రంగ అభివృద్ధికి నిధులు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయ్ కుమార్, డిఆర్‌డిఎ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజకుమారి, గంగాభవాని, ఇరిగేషన్ ఎస్‌ఈ దేశ్‌నాయక్, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, మత్స్య, పశుసంవర్ధక శాఖ జేడీలు రమేష్ నాయక్, శాంతి, డీఎంఅండ్ హెచ్‌వో సుజాతతో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ రక్తకేంద్రానికి వాహనం వితరణ

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి కనమర్లపూడి కోటేశ్వరరావు రెడ్‌క్రాస్ రక్త కేంద్రంకు రక్తదాన శిబిరాల నిర్వహణ నిమిత్తం నూతన వాహనం కొనుగోలుకు పట్టణంలోని మాలినిదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బత్తిన నరేంద్రబాబు, గొట్టిపాటి మాలినిదేవి ఆర్థికంగా సహకారం అందించారని కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. మంగళవారం వారి చేతుల మీదుగా వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న వాహనం క్షీణ దశలో ఉండడంతో, అడుగగానే డాక్టర్ మాలినిదేవి తండ్రి గొట్టిపాటి కొండపనాయుడు తమ ఆసుపత్రి ద్వారా నూతన వాహనం కొనుగోలుకు ఆర్థిక సహకారం అందించారని అన్నారు. డాక్టర్ మాలినిదేవి మాట్లాడుతూ.. కావలిలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో అన్నీ సమయాలలో అన్నీ గ్రూపుల రక్తనిల్వలు పుష్కలంగా లభించడంతో, అత్యవసర పరిస్థితుల్లో కూడా, పేషెంట్లను నెల్లూరు వంటి నగరాలకు తరలించకుండా, కావలిలోనే ధైర్యంతో వైద్యసేవలు అందించగలుగుతున్నామని అన్నారు. కావలి రక్త కేంద్రం నిర్వాహకులు, రక్తదాతలను ఆమె అభినందించారు. నరేంద్ర మాలినిదేవి దంపతులు నూతన వాహనాన్ని రిబ్బన్ కత్తిరించి, జండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం తలసేమియా రక్తకేంద్రంలో రక్త మార్పిడి చేయించుకుంటున్న చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం




అందజేశారు. డాక్టర్ నరేంద్ర బాబు, డాక్టర్ మాలినిదేవిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు డాక్టర్ పామూరు శ్రీధర్, మద్దుల నరసింహారావు (మోడరన్), ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, కావలి మండల విద్యాశాఖధికారి గోవిందయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివప్రసాద్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, తలసేమియా కేంద్రం దాతలు పల్లకి లోకేశ్వరరెడ్డి, కె.సుబ్రహ్మణ్యంరెడ్డి, రెడ్‌క్రాస్ సభ్యులు ఎం.జమున, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డుపై కూటమి ప్రభుత్వం అసత్య ప్రచారం



**కావలి, మేజర్‌న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో జంతువు ఇతర నిషేధించబడినది. వాటితో లడ్డును తయారు చేశారని ప్రస్తుతం అధికారంలో ఉన్న కోటమీ ప్రభుత్వం ఆరోపణ చేసింది. దీనిపై కావలి నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే మరియు వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో సోమవారం కావలి పట్టణ నియోజకవర్గ వైసిపి నాయకులు ఏదైనా తిరుపతిలో లడ్డూ మీద సిబిఐ ధర్యాప్తి చేసి రిపోర్టును విడుదల చేసిన తర్వాత కూడా అనేకమంది హిందువుల ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా లడ్డులో కల్తీ కనిపించిందని సాక్షాత్తు నారా చంద్రబాబు నాయుడు వివరించడం వారి కుమారుడు లోకేష్ మరియు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ ఇంకా తెలుగుదేశం కూటమి నాయకులు అవాక్కులు, జవాక్కులు చవాకులు పెరగడం హిందూ ఉల మనోభావాలను కూడా దెబ్బతీసే విధంగా స్వామి భక్తులంతా ఎంతో వేదనతో ఉన్నారన, ఇలా అసత్య ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదని వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మతతత్వ పార్టీలు రెచ్చగొట్టడం కులమతాలు అతీతంగా ఉండాల్సిన కూటమి ప్రభుత్వం వేరే విధంగా స్పందించడం, కార్యకర్తల ప్రేరేపించడం ఇటువంటి వాటి వలన ప్రజాస్వామ్యంలో శాంతి భద్రతలు లోపించే విధంగా ఉన్నాయని కావలి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఫిరోజ్‌కి వైఎస్ఆర్సిపి నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి సుజితమ్మ చేతుల మీదుగా షి జోన్ ఫిట్నెస్ స్టూడియో

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక మాగుంట లేఔట్‌లో షి జోన్ ఫిట్నెస్ స్టూడియో ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు మహిళల కోసం ఎక్స్ క్లూజివ్‌గా షి జోన్ ఫిట్నెస్ స్టూడియోను ప్రారంభించడం ఎంతో సంతోషదాయకమన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఈ ఫిట్నెస్ స్టూడియోతో మహిళలు ఫిట్నెస్ సాధించడం తోపాటు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. అనంతరం షి జోన్ ఫిట్నెస్ స్టూడియో అధినేతలు ఎన్.దీప్తి, కె.లక్ష్మీలు మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా కేంద్రంలో మహిళలకు ప్రత్యేకంగా ఉండాలన్న లక్ష్యంతో ఈ ఫిట్నెస్ స్టూడి యోను ఏర్పాటు చేశామన్నారు. తమ వద్ద జుంబా, అరబిక్, ఫిట్నెస్, వెస్ట్రన్ డాన్స్



ప్రత్యేక మన్నారు. నగర మహిళలు, చిన్నారులు దీనిని సద్వినియోగం చేసుకొని తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర డాన్స్ మాస్టర్ పవన్, ఈవెంట్ ఆర్గనైజర్ శ్రీకాంత్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

### జిల్లా భాజపా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ సేవల ప్రశంసనీయమని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పంటపాలెం గ్రామపంచాయతీ కోడెల మిట్ట గ్రామంలో 37 గిరిజన కుటుంబాలకు స్వచ్ఛంద సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా బిజెపి అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. స్థానిక అధికార పార్టీ నాయకులు తిన్నెలపూడి సిద్దు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అదే విధంగా బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ గిరిజన కుటుంబాలు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ద్విత్వా తుఫాను సందర్భంలో జీవనం కోల్పోయిన కుటుంబాలకు సర్వే ప్రకారం ఈ వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఫౌండర్ రాజ్యలక్ష్మి, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్స్ సమ్మె నోటీసులు

**మనుబోలు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంగళవారం ఆశ వర్కర్ల అందరూ పీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ పూజితకి సమ్మె




నోటీస్ ఇచ్చారు. ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్ర మంలో నియామకాలు ప్రభుత్వమే నియమించాలని నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఆశ వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని వివిధ నినాదాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ లీడర్ తలారి సునీత సిఐటియు మండల కార్యదర్శి ఆదిశేషయ్య దేవదానం ఆశా వర్కర్లందరూ పాల్గొన్నారు.

# అమ్మవారి కాత్యాయని వ్రతం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం శ్రీ అమ్మవారికి అనివెట్టి మండపం నందు ప్రత్యేకంగా ప్రత్యేకపూల అలంకారం చేసి కాత్యాయని వ్రతం చేయుట జరిగింది. ఈ వ్రతం చేయుట వలన వధూవరులకు జాతక రీత్యా కుజదోషం, కాల సర్పదోషాలు అన్నియు తొలగిపోయి ఉత్తమమైన వివాహం జరగును. స్త్రీలు సౌభాగ్యము కొరకు, ఆయు రారోగ్యాల కొరకు, అన్యోన్య దాంపత్యం కొరకు ఈ యొక్క కాత్యాయని వ్రతాన్ని చేయవచ్చును. ఈ వ్రతమును ఆచరించిన యెడల ఉత్తమమైన ఫలితాలు లభించును. పై కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించుట జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి, ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షణలో జరిగినవి.

# విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని డీకే డబ్ల్యూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ ఆందత్వ దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు పరీక్షించి కంటి అద్దంలో ఉచితంగా పంపిణీ చేశారు. డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నరసింహ, డాక్టర్ సునీత, అప్త లమిక్ ఆఫీసర్స్ శ్రీనివాసరావు,గురవయ్య, ప్రసన్న రాగ శేషు, స్టాఫ్ నర్స్ శ్రీదేవి, డీకే డబ్ల్యూ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మినగల్లులో ఉచిత దంతవైద్యశ శిబిరం

**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని మినగల్లు గ్రామంలో నారాయణ మెడికల్ కాలేజి వైద్యులు మంగళవారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణ వైద్యశాలలో ఎలాంటి దంత సమస్యలున్నా తక్కువ ఖర్చుతో చికిత్స చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో త్వరలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో చిగుళ్ళలో రక్తం రావడం, పిప్పిపళ్ళు తదితర వ్యాధులకు సంబంధించి సుమారు 50 మందికి చికిత్స చేయడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ బొర్రు పూజిత రాము మాట్లాడుతూ.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగిందని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు సర్పంచ్‌ని అభినందించారు.

# కోటాయపల్లిలో రెవెన్యూ గ్రామసభ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్లపడియ పంచాయతీ కోటాయపల్లి గ్రామంలో మంగళవారం వన్మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దారు ఎల్.రామ్మోహన్ రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ గ్రామసభ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రామస్తుల నుంచి ఏడు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర అబ్బాస్‌అలీ, వీఆర్వో నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని స్థానిక ఎన్జీవో హోం లో మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా యువభాగ సమావేశంను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో 48 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, సుమారు 60 లక్షల మందిని ప్రతినిత్యం గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మహిళలు ఉన్నారని వారందరికీ ఈ పథకాన్ని మరింతగా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో బస్సుల సంఖ్యను మరింత పెంచాలన్నారు. అలాగే ఉద్యోగులకు లీవ్ ఎన్ క్యాష్ మెంట్, గ్రాట్యుటీ, డీఏ బకాయిలు ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పట్ల ప్రభుత్వ సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనియన్ యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెంచయ్య కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కేపీ రెడ్డి, జానా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.